కార్మికులకు త్వరలో వృత్తినైపుణ్య శిక్షణా తరగతులు

ఏలూరు : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో త్వరలో స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ద్వారా వివిధ రంగాల్లోని కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి తెలిపారు. మంగళవారం స్థానిక న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ప్రతిపాధిత వాణిజ్యాలలో సాధారణ జీవనోపాధిని అందించడానికి శిక్షణ తరగతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఓడరేవు అధారిత పనులు, నిర్మాణ పనులు, వడ్రంగి, బేకరీ, వ్యవసాయం, టైలరింగ్, మొదలైన పనులు చేసే కార్మికులకు కలెక్టర్ సమన్వయంతో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల హక్కులకు సంబంధించిన చట్టాలపై లిటికేషన్ సంబంధించిన స్కీములపై గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి, అవగాహనకు బృందాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా కోర్టుకు రాకముందే చట్టాలపై అవగాహన కల్పిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్నదాతకేదీ 'భరోసా'..!

పంట సాగుచేస్తున్న కౌలురైతులకు అందని రైతుభరోసా సాయం
ఉమ్మడి జిల్లాలో లక్షా 42 వేల మందికి కౌలుకార్డులు జారీ
17,706 మందికి మాత్రమే సాయం
మిగిలిన లక్షా 25 వేల మంది పరిస్థితి అగమ్యగోచరం
అప్పుల ఊబిలో కౌలురైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'సాగు చేసే రైతుకు ప్రభుత్వ అండ లేకుండాపోయింది. వాస్తవ సాగుదారులైన కౌలురైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆరుగాలం కష్టపడి పండిస్తున్న కౌలురైతులకు రైతుభరోసా సొమ్ములు సైతం అందడం లేదు. కౌలుకార్డులు జారీచేసిన రైతులకూ భరోసా ఇవ్వడం లేదు. ఏదో కొద్దిమందికి ఇచ్చి ప్రభుత్వం గొప్పలు చెబుతోందని పలువురు కౌలురైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కౌలుకార్డులు అందుకున్న మరో లక్షా 25 వేలమంది రైతులకూ ఈ సాయం అందడం లేదు. ప్రతిఏటా పెరుగుతున్న సాగుఖర్చులతో వ్యవసాయం భారమై సాగుదారుడైన కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుని కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ ఏడాది కౌలురైతులకు అందించిన రైతుభరోసా లెక్కలు పరిశీలిస్తే అసలు విషయం అర్థమవుతోంది.'

జిల్లా వ్యవసాయం సాగులో 75 శాతం సాగు కౌలురైతులే చేస్తున్నారు. రెండు జిల్లాల్లోనూ దాదాపు మూడులక్షల మంది వరకూ కౌలురైతులున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న కౌలురైతులకు ప్రభుత్వ సాయం అందడం లేదు. భూములు కౌలుకిచ్చి పట్టణాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న భూయజమానుల జేబుల్లోకి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి. బ్యాంకు రుణాలు, బీమా సొమ్ములు, పంటనష్ట నష్టపరిహారం గానీ, చివరకు ప్రభుత్వం అందించే పిఎం కిసాన్, రైతుభ రోసా సొమ్ములు సైతం కౌలురైతులకు చేరడం లేదు. రైతు సంఘాలు, రైతుల ఆందోళనలతో అరకొరగా రైతుభరోసా అందిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. ఈ ఏడాది వ్యవసాయ సీజన్‌లో ఏలూరు జిల్లాలో 58 వేల మంది కౌలురైతులకు, పశ్చిమ గోదావరి జిల్లాలో 84 వేల మందికి కౌలుకార్డులు జారీచేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. మూడులక్షల మంది కౌలురైతులుండగా సగం మందికి కూడా కౌలుకార్డుల జారీకాలేదు. 2019లో వైసిపి ప్రభుత్వం కౌలుచట్టంలో చేసిన మార్పులు కౌలురైతులకు పెనుశాపంగా మారాయి. భూయజమాని అంగీకారంతోనే కౌలుకార్డులు జారీచేయాలన్న నిబంధనతో కౌలురైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. దీంతో రెండు జిల్లాలో లక్షా 42వేల మందికి మాత్రమే కౌలుకార్డులు జారీచేశారు. కౌలుకార్డులు జారీచేసిన కౌలురైతులకైనా న్యాయం చేస్తున్నారా అంటే అదీలేకుండా పోయింది.

కేవలం 17,706 మంది కౌలురైతులకే రైతు భరోసా

నిబంధనల ప్రకారం కౌలుకార్డులు జారీచేసిన కౌలురైతులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి. బ్యాంకుల నుంచి పంటరుణాలు, బీమా, పంట నష్టపరిహారంతోపాటు, రైతుభరోసా వంటి పథకాలన్నింటికీ కౌలుకార్డులు తీసుకున్న రైతులు అర్హులే. ప్రభుత్వం మాత్రం సామాజిక తరగతి వంటి నిబంధనలు తెచ్చి కౌలురైతులకు అన్యాయం చేస్తోంది. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబంధించి గడిచిన సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రభుత్వం కౌలురైతులకు రైతుభరోసా సొమ్ములు విడుదల చేసింది. కౌలురైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్నట్లు నాయకులు తెగ ఉపన్యాసాలు ఊదరగొట్టారు. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమగోదావరి జిల్లాలో 84వేల మందికి కౌలుకార్డులు జారీచేసినట్లు చెబుతున్నారు. రైతుభరోసా లబ్ధిదారులు మాత్రం కేవలం 6,030 మంది కౌలురైతులు మాత్రమే. రూ.4.52 కోట్లు మాత్రమే అందించారు. కౌలుకార్డులు అందుకున్న మరో 78 వేలమంది కౌలురైతులకు రైతుభరోసా అందనే లేదు. ఏలూరు జిల్లాలో 58 వేల మంది కౌలురైతులకు కౌలుకార్డులు జారీచేసినట్లు లెక్కలు చెబుతుండగా, రైతుభరోసా 11,676 మంది కౌలురైతులకు రూ8.76 కోట్లు మాత్రమే అందించారు. ఏలూరు జిల్లాలోనూ ఇంకా 47 వేల మంది కౌలురైతులకు రైతుభరోసా అందలేదు. రెండు జిల్లాల్లో కేవలం 17,706 మంది కౌలురైతులకు రూ.13.28 కోట్లు మాత్రమే రైతుభరోసా సొమ్ములు అందాయి. ఇంకా లక్షా 25 వేల మంది కౌలురైతులకు రైతుభరోసా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఎరువులు, పురుగు మందులు, దుక్కుల ధరలు విపరీతంగా పెరగడంతో సాగుఖర్చులు రైతులకు భారంగా మారిపోయాయి. వరిసాగులో ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడి ఖర్చవుతోంది. ఆరుగాలం కష్టపడినా పెట్టుబడులు కూడా రావడం లేదు. సాగుచేసే కౌలురైతులకు ప్రభుత్వ సాయం కూడా అందకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలుకార్డులు జారీచేసినా వారికైనా కనీసం రైతుభరోసా అందడం లేదు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, జెసి

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందని, ఈ అంశంపై గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నాయకులతో ప్రతివారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, మరణించిన ఓటర్ల తొలగింపు, డూప్లికేట్ ఎంట్రీలు, ఫిర్యాదుల పరిశీలన, ఎపిక్ కార్డుల జనరేషన్, తదితర అంశాలపై ఆయన సమీక్ష చేశారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ హాలు నుండి కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, ఇన్‌ఛార్జి డిఆర్ఒ సూర్యనారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,736 పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఇంటింటి సర్వే వివరాలు, ఫారం-6,7,8కు సంబంధించిన సమాచారం ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే జిల్లాలో గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల సమావేశాలు, అభ్యంతరాలు, చేర్పులు, మార్పులు, ఎపిక్ కార్డుల తాజా వివరాలు, పోలింగ్ స్టేషన్ల మార్పులు, రీ వెరిఫికేషన్ తదితర అంశాల సమాచారాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి ఆయన వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తొలుత రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త జాబితా కోసం చేపట్టిన ఓటర్ల జాబితా ఇంటింటి వెరిఫికేషన్ పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకుని తగు ఆదేశాలిచ్చారు. రాజకీయపార్టీల సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎఒ ఎం.రమాదేవి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జివిఎ.సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



ముసునూరులో నిరసన దీక్షలో టిడిపి నాయకులు

కొనసాగిన టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి - విలేకరులు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజులుగా చేపడుతున్న నిరసన కార్యక్రమాలు గురువారమూ కొనసాగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల ధర్నాలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.

ముసునూరు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ముసునూరులోని మండపం సెంటర్ వద్ద చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఏడో రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయుత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు, కందుల పిచ్చియ్య, లక్కపాము కాంతారావు, తల్లిబోయిన రాధిక, సత్యనారాయణ, కాటేపల్లి ప్రసాద్, కాటేపల్లి సత్యనారాయణ, కాటేపల్లి నాగేశ్వరరావు, సురేష్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నేతలు చేపట్టిన నిరసన దీక్ష కొనసాగింది. టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, మహిళలు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'నేను సైతం బాబు' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. యర్రంపేట, పొంగుటూరు, కన్నాయిగూడెం, గవరవరం, కొయ్యలగూడెం, నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మొడియం శ్రీనివాస్, పోలవరం ఇన్‌ఛార్జి బొరగం శ్రీను, గంగిరెడ్ల మేఘలాదేవి, తంకట రమేష్, మద్దుకూరి కృష్ణ, నిమ్మగడ్డ కిషోర్ పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు డెమో చెక్కును అందిస్తున్న ఆళ్ల నాని

మహిళల ఆర్థికాభివృద్ధికి పటిష్ట కార్యాచరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

మహిళా స్వయం సమృద్ధికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ ఆళ్ల నాని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకానికి సంబంధించి ఏలూరు నియోజకవర్గం పరిధిలో వివిధ కారణాలతో డబ్బు జమ కాకుండా మిగిలిపోయిన 27 గ్రూపులకు రూ.48,20,000 ప్రభుత్వం వారి ఖాతాలో జమచేసింది. ఈ మేరకు డ్వాక్రా మహిళలు మంగళవారం ఆళ్ల నానిని క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ మేరకు అర్హత కలిగి వివిధ కారణాలతో పథకాలు అందకుండా మిగిలిపోయిన వారందరినీ గుర్తించి, సంబంధిత సమస్యలు పరిష్కరించి, పథకాలందేలా కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణాలను విడతల వారీగా మాఫీ చేశామని, వైఎస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా వడ్డీ రాయితీ మొత్తాన్ని ఎప్పటికప్పుడు డ్వాక్రా మహిళలకు అందజేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశామని, రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలకు దేశవ్యాప్త గుర్తింపును తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరుమీదే అమలు చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఒ కృష్ణమూర్తి, సిఎంఎం సుధాకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను వచ్చేనెలాఖరులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీప్రసాద్ కోరారు. జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో పద్మశ్రీప్రసాద్ ముఖ్యఅతిధిగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఇంజినీర్లకు సూచించారు. భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అదనం నిధులు కేటాయించిందని అవి కూడా సరిపోని చోట జిల్లా పరిషత్‌లో లభ్యత గల నిధుల నుండి మంజూరు చేస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఇంజనీరింగ్ డివిజన్‌లో అత్యధిక భవనాలు పూర్తిచేసిన మండల ఇంజనీరింగ్ అధికారులను సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీరు ఏలూరు సర్కిల్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఏలూరు, రాజమహేంద్రవరం, భీమవరం, పంచాయితీరాజ్ ఇఇ ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అందరు మండల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పవన్ నిర్ణయానికి కట్టుబడాలి : ధర్మరాజు

ప్రజాశక్తి - ఉంగుటూరు

జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయానికి జనసైనికులందరూ కట్టుబడి ఉండాలని జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్సమట్ల ధర్మరాజు కోరారు. నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించాలని, పొత్తులో భాగంగా జనసేన పార్టీని బలోపేతం చేసి తెలుగుదేశంపార్టీని కలుపుకుని ముందుకుసాగాలన్నారు. అనంతరం ర్యాలీగా ఉంగుటూరులో చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. రాష్ట్రంలో నరకాసుని పాలన నడుస్తుందని దాన్ని అంతమొందించాలంటే ఇరు పార్టీల పొత్తు అవసరమని పవన్ చెప్పారని, ఈ మేరకు వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా సీట్లను జనసేన, టిడిపిలు క్లీన్ స్వీప్ చేస్తాయని ధర్మరాజు అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య, మండల అధ్యక్షులు పంది రాంబాబు, నిమ్మల దొరబాబు, ప్రత్తి మధన్, నియోజకవర్గ జనసేన నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు..

స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి : డిపిఒ

ప్రజాశక్తి - మండవల్లి

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డిపిఒ

స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిపిఒ పి.శ్రీనివాస విశ్వనాథ్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండలంలోని గన్నవరం గ్రామంలో ఆయన మంగళవారం పర్యటించి పారిశుధ్యం, చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని, డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అధికారులు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అందుబాటులో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని అందుబాటులో తీసుకొచ్చి ఎరువును తయారుచేసి గ్రామంలోని రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్తకుప్పలు లేకుండా గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచాలన్నారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా మలాథియన్ వంటి మందులను పిచికారీ చేస్తూ అవసరమైతే వైద్య సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ప్రజలు వ్యాధుల ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూహక్కు భూ రక్ష సర్వేను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు పొందేవిధంగా సహకరించాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఆనందబాబు, కార్యదర్శి రాధిక, ప్రభాకర్, రత్నకుమారి, కొండలు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

181 మందికి వినికిడి యంత్రాలు

ప్రజాశక్తి - ఏలూరు

బాలుడికి వినికిడి యంత్రం అందిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

చిన్నారుల వినికిడి లోపాలను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు అందించిన స్వరూప్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువరానివని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెల్లడించారు. మంగళవారం జిజిహెచ్ ఆవరణలో ఉన్న జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రంలో కేరళకు సంబంధించిన స్వరూప్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేరళకు చెందిన ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో ఏడాది నుండి 18 సంవత్సరాల వయస్సు గల 181 మందికి వినికిడి పరికరాలను అందించడం అభినందనీయమన్నారు. అలాగే గ్రహణం మొర్రి ఆపరేషన్ చేసేందుకు తొమ్మిది మందిని గుర్తించి వారిలో ఇప్పటికే ఐదుగురికి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో గ్రహణంమొర్రి ఆపరేషన్లు చేయగా, వారికి ప్రత్యేక గ్రాంట్ కింద ప్రభుత్వం తరపున ఐదుగురికి రూ.ఐదు వేలు చొప్పున చెక్కును అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సొమ్ము వారి రవాణా, పౌష్టికాహారంకోసం అందించామన్నారు. పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు పుట్టుకతో వినికిడి లోపాలను గుర్తించడంలో తల్లిదండ్రులకు అవగాహన లేక చాలామంది చిన్నారులు వినికిడిలోపంతో బాధపడుతున్నారని దీన్ని అధిగమించడానికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) ఆధ్వర్యంలో స్వరూప్ ఛారిటబుల్ ట్రస్ట్ అందించిన సహకారంతో ఉచితంగా నాణ్యతతో కూడిన వినికిడి పరికరాలను ఈ నెల 19, 20, 21 తేదీల్లో పంపిణీ చేస్తామన్నారు. వినికిడి పరికరాలకు సంబంధించి బ్యాటరీని కూడా సంస్థ వారు ఉచితంగా అందించడం జరిగిందని, ఈ పరికరాల్లో ఏమైనా లోపాలుంటే వారిచ్చిన ఫోన్ నెంబరుకు ఫోన్ చేయడం ద్వారా పరికరాలను మార్చుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వినికిడి పరికరాల వినియోగం గురించి కలెక్టర్ తల్లిదండ్రులకు అవగాహన కలిగిస్తూ వినికిడిలోపం ఉన్న వ్యక్తుల వినికిడి, ప్రసంగ గ్రహణశక్తిని మెరుగుపర్చడంలో వినికిడి పరికరాలు ప్రాథమికంగా ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా స్వరూప్ ఛారిబుల్ ట్రస్ట్ అందించిన సహకారానికి కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, ట్రస్ట్ డైరెక్టర్ సురేష్ జె.పిళ్లే, డిఎంహెచ్ఒ డాక్టర్ శర్మిష్ఠ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్, ఆర్ఎంఒ శ్రీనివాసరావు, ఆర్‌బిఎస్‌కె జిల్లా ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ నరేంద్రకృష్ణ, మేనేజరు నరేష్ పాల్గొన్నారు.

జ్వరంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కుక్కునూరు

జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కివ్వాకలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గట్టు రామ్‌ప్రసాద్(30) వారంరోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. వైద్యం నిమిత్తం భద్రాచలంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేరాడు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడలోని ప్రయి వేటు ఆసుపత్రికి బంధువులు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి రామ్‌ప్రసాద్ మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న రామ్‌ప్రసాద్ మృతితో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా రోదిస్తుంది.

జిఒ 660 రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - భీమడోలు



సచివాలయ వ్యవసాయ సహాయకురాలికి వినతిని అందిస్తున్న నాయకులు

పంటల బీమాకు సంబంధించి విడుదల చేసిన జిఒ 660ను రద్దుచేయాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు కౌలు రైతుల సంఘం రాష్ట్రకార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూళ్ల గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాదిరిగా కొనసాగించాలని వారు కోరారు. హరిబాబు, శ్రీనివాస్ మాట్లాడుతూ 2023 -24 సంవత్సరానికి గాను పంటల బీమా పథకాన్ని ప్రయివేటు బీమా సంస్థలకు ప్రభుత్వం అప్పగిస్తూ జిఒ జారీ చేసిందన్నారు. దీనివల్ల రైతులకు నష్టం, బీమా కంపెనీలకు లాభం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. మూడేళ్లగా గణాంకాలను చూస్తే రాష్ట్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరంలో రూ.1700 కోట్లు, 2021-22లో రూ.1900 కోట్లు బీమా పరిహారంగా అందజేసిందన్నారు. 2022 - 23లో బీమాను ప్రయివేటు కంపెనీలకు అప్పగించిన నేపథ్యంలో రైతులకు బీమా పరిహారంగా రూ.1100 కోట్లు మాత్రమే చెలింపులు జరిగాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం దృష్ట్యా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. ఇదే విధమైన ప్రయోజనాలు గల ప్రధానమంత్రి ఫసలీ బీమా పథకాన్ని నిలిపివేయాలని కోరారు. 2022-23లో పంట నష్టపోయిన రైతులందరికీ పంటల బీమా అమలు కాలేదని, దీన్ని అందరికీ వర్తింపజేయాలని కోరారు. అనంతరం గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులకు వినతిపత్రాన్ని వీరు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కె.అప్పారావు, వి.శ్రీరామచంద్రమూర్తి, కోట సారధి, అల్లు హరిబాబు, ఎం.వెంకట అప్పారావు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పంట రుణాలివ్వాలి

కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - ఉంగుటూరు

సమావేశంలో మాట్లాడుతున్న హరిబాబు

బ్యాంకర్లు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు తీవ్రంగా విమర్శించారు. కైకరంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం జరిగిన కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకర్లు కౌలు రైతులకు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కౌలు రైతులకు రుణాలివ్వాలని బ్యాంకర్లను ఆదే శిస్తున్నా ఆచరణలో కౌలు రైతులకు పంట రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రుణాలు ఇవ్వక పోవడం వల్ల అధిక వడ్డీలకు ప్రయివేటు అప్పులు తీసుకొ చ్చి వ్యవసాయం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. కైకరం, పూళ్ల గ్రామాల్లో కౌలు రైతులు తీసుకున్న పంట రుణాలను బ్యాంకులకు తిరిగి చెల్లించి నెలలు గడుస్తున్నప్పటికీ మళ్లీ రుణాలు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. బ్యాంకర్లు, ప్రభుత్వం కౌలు రైతులు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఆచరణలో రుణాలు మంజూరు చేయకుండా అన్యాయం చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బ్యాంకుల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని లీడ్ బ్యాంకుల ముందు ధర్నాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ ధర్నాలలో కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీనియర్ నాయ కులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు పి.వెంకటరాజు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

టి.నరసాపురం:మండల కేంద్రమైన టి.నరసాపురంలో ఈనెల 20న 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తహశీల్దార్ జెవి సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి బుధ, శుక్రవారాలలో మండల స్థాయిలో జెకెసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా బుధవారం గురవాయిగూడెం రోడ్‌లోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో కలిసి నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి : ఎడి

కొయ్యలగూడెం:సిఎం జగన్ ఆదేశాల మేరకు సంతృప్తికర స్థాయిలో అర్హత ఉన్న వారికి పెట్టుబడి సాయం అందించే సంకల్పంతో రైతు భరోసా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించామని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్ తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా అందకుండా ఏ ఒక్క రైతు ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇప్పటి వరకు సాయం దక్కని భూ యజమానులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేసేందుకు అవకాశం కల్పించింది. ఆర్‌బికె సిబ్బంది ద్వారా రైతు భరోసా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అర్హులకు అక్టోబర్‌లో రెండు విడతల సాయం కలిపి పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తమ పరిధిలోని ఆర్‌బికె సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు.

వ్యాయామోపాధ్యాయులకు ఘన సన్మానం

నూజివీడు రూరల్:మండలంలోని పల్లెర్లమూడి గ్రామంలో జడ్‌పి హైస్కూల్ ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల స్థాయి ఆటల పోటీలను నిర్విఘ్నంగా కొనసాగించినందుకు వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ ఏవిధమైన ఆటంకాలు ఏర్పడకుండా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

నూజివీడు రూరల్:ధర్మ అప్పారావు కళాశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలను ప్రారంభించిన డివైఇఒ సేవానాయక్ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన వారిని జిల్లాస్థాయి జట్లకు ఎంపిక చేస్తామన్నారు. సీనియర్ కోచ్, పిడి నాగరాజు మాట్లాడుతూ 200 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.

ఏజెన్సీలో విష జ్వరాలు

భయభ్రాంతుల్లో ప్రజలు

కొయ్యలగూడెం:మండలంలోని చుట్టుపక్క గ్రామాలలో, ఏజెన్సీలో జ్వరాలు ప్రభులుతున్నాయి. అకస్మాత్తుగా జ్వరాలు రావడంతో ప్రజలు కంగారు పడుతున్నారు. ఈ జ్వరం వచ్చేటప్పుడు వాంతులు, విరోచనాలు, తీవ్ర జ్వరం అవ్వడంతో, నిత్యం టివిలలో రావడంతో ఇది నిఫా వైరస్ అని ప్రజలు అనుకుంటున్నారు. కేరళలో వైరస్ గబ్బిలాలతో వచ్చిందని, విజయవాడలో ఆ గబ్బిలాలు వచ్చాయని వదంతులను కొంతమంది ఆకతాయిలు సృష్టిస్తున్నారు. ఆకస్మిక జ్వరాలు ఏమిటని వైద్యులను సంప్రదించగా వాతావరణ మార్పుల్లో భాగంగా వస్తాయని భయపడవద్దని తెలిపారు.

అనారోగ్య బాలుడికి రక్తదానం

జంగారెడ్డిగూడెం:అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి స్థానిక డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దాత రక్తదానం చేసి ఔదార్యం చాటుకున్నారు. మంగళవారం పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తీవ్ర జ్వరంతో చికిత్స పొందుతున్న 11 ఏళ్ల బాలుడికి ప్లేట్ లెట్స్ పడిపోయి బ్లడ్ అవసరమైంది. స్థానిక ప్రైవేటు బ్లడ్ బ్యాంక్‌ను ఆశ్రయించగా సుమారు రూ.11,500 ఖర్చు అవుతుందని తెలిపారు. బాలుడు తరపున వారు ఎవరైనా రక్తం దానం చేస్తే రూ.9,500 ఖర్చు వుంటుందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దాసరి నాగరాజు సమస్యను తెలుసుకుని రక్తదానం చేసి ఔదార్యం చాటుకున్నారు. దీంతో డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, స్థానికులు దాసరి నాగరాజును అభినందించారు.

21న టి.నరసాపురం సర్వసభ్య సమావేశం

టి.నరసాపురం:స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 21న మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ మంగాకుమారి మంగళవారం తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు ఆయా శాఖల్లో సాధించిన ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

వైసిపి మండల కన్వీనర్‌గా మంగారావు

ఉంగుటూరు: వైసిపి మండల కన్వీనర్‌గా వరుసగా మూడోసారి మరడ వెంకట మంగారావును అధిష్టానం నియమించింది. 2019కి ఎన్నికల ముందు నుంచి మంగారావు వైసిపిని తన భుజస్కంధాలపై వేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయడం వల్లే వరుసగా మూడోసారి కూడా ఆయన్నే అధిష్టానం ఎంపిక చేయడం గర్వనీయమని ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు తెలిపారు.

'నా కుటుంబానికి ప్రాణహాని ఉంది'

ముదినేపల్లి:నా కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు, అతని కుమారులచే ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలంటూ ముదినేపల్లికి చెందిన శేవా మరియమ్మ మంగళవారం తన కుటుంబసభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్త శేవా నాగజగన్ బాబూరావు గత 24ఏళ్లుగా రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడిగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ డిఎన్ఆర్ గెలుపు కోసం తన కుటుంబం అంతా శ్రమించామన్నారు. ఎంఎల్ఎగా గెలిచిన తర్వాత మాలాంటి వారిని పక్కన పెట్టి బడాబాబులను వెనుక వేసుకొని మమ్ములను దూరం పెట్టినట్లు మరియమ్మ తెలిపారు. దీంతో పశ్నించడడంతో ఆయన అనుచరులు చంపడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రక్షణ కల్పించాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

తొమ్మిది మంది అరెస్టు

జీలుగుమిల్లి:పేకాట శిబిరంపై దాడి చేసి తొమ్మిది మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని పి.అంకం పాలెం శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు సోమవారం అర్ధరాత్రి ఎస్ఐ, సిబ్బంది కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడులలో తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.లక్షా 56 వేల 840 నగదును, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

జీలుగుమిల్లి:మండలంలోని తాటియాకుల గూడెం ఎస్ఇబి అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రంలో మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుంచి మండలంలోని పాలాచర్ల, రాజవరం గ్రామానికి ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 100 మద్యం బాటిళ్లను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ మస్తానయ్య తెలిపారు. ద్విచక్ర వాహనన్ని సీజ్ చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని జంగారెడ్డిగూడెం ఎస్ఇబి స్టేషన్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది ప్రవీణ్ ఉన్నారు.

లారీ ఢీ కొని ఇద్దరికి గాయాలు

జీలుగుమిల్లి:ద్విచక్ర వాహనన్ని లారీ ఢీ కొట్టి ఇద్దరికి గాయాలైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.చంద్ర శేఖర్ తెలిపారు. సోమవారం రాత్రి పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై అశ్వరావు పేట నుంచి దర్భగూడెం వస్తున్న ద్విచక్ర వాహనన్ని వెనక నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. వారిలో ఒకరి కాలుకి తీవ్ర గాయం కాగ అతనిని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో ఢీకొని విద్యార్థికి గాయాలు

ముదినేపల్లి:ఆటో ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం ముదినేపల్లిలో చోటుచేసుకుంది. అంబేద్కర్ కాలనీకి చెందిన డి.అభిషేక్ పాల్ స్థానిక మండల పరిషత్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఇంటి సమీపంలో రహదారి దాటే క్రమంలో ఆటో ఢీ కొట్టింది. అభిషేక్ పాల్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుని తల్లిదండ్రులు గుడివాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

సాయంపాలెంలో చోరీ

భీమడోలు:సాయంపాలెంలో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గుర్రెడ్డి ఇంట్లోకి ముగ్గురు వ్యక్తులు చొరబడి 12 కాసుల బంగారం అపహరించుకుపోయారు. చోరీ అనంతరం వెళ్తుండగా గమనించిన కుటుంబ సభ్యులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే ద్విచక్రవాహనంపై వచ్చిన వారు అతివేగంగా పరారయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'మహిళా రిజర్వేషన్ బిల్లుతోనే మహిళా సాధికారత'

బిల్లు ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి - మండవల్లి

మహిళా రిజర్వేషన్ బిల్లుతోనే మహిళా సాధికారిత సాధ్యపడుతుందని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ఎస్ భాస్కరరావు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రప్రభుత్వం ఆలోచనలను స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా మహిళా రిజర్వేషన్ బిల్లుకి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడమే కాకుండా, ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చల్లో పెట్టాలని నిర్ణయం తీసుకోవడం మరింత శుభపరిణామం అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది గత 25 ఏండ్ల పై నుంచి ఆమోదానికి నోచుకోవడం లేదని గతంలో పలమార్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినా, పూర్తిస్థాయిలో మెజారిటీ మద్దతు లభించకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదన్నారు. తాజాగా అధికార పార్టీతో పాటు మిగతా పార్టీలు కూడా సానుకూలంగా ఉన్న నేపథ్యంలో బుధవారం నుంచి జరగనున్న చర్చల్లో మహిళా బిల్లుకు మోక్షం లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాగ్దానాలు, నినాదాలకు పరిమితం కాకుండా కార్యరూపం దాల్చేలా చేయడంలో ప్రధానమంత్రి మోడీ ఎంతో చిత్తశుద్ధి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతోనే మహిళా సంక్షేమం అభివృద్ధితో పాటు మహిళా రక్షణ, విద్య, వైద్యం లాంటి అంశాల్లో మహిళా ప్రతినిధులుగా స్వయంగా చర్చల్లో పాల్గొని నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళా బిల్లును చట్టసభల సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమోదిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మురుగు నీరు తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - మండవల్లి

బ్లీచింగ్ చల్లుతున్న పంచాయతీ సిబ్బంది

మండలంలో విస్తరణ అధికారి ఆనంద్‌బాబు మురుగునీరు పోయేలా చర్యలు చేపట్టి, వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, సున్నం పంచాయతీ సిబ్బందితో దగ్గరుండి చేయించారు. కాంట్రాక్టర్‌కి కాసులు, అధికారులకు ముడుపులు, మాకు కష్టాలు ఇదేనా పంచాయతీ పరిపాలన అంటూ మండవల్లి గ్రామస్తులు పంచాయతీ అధికారులను, సర్పంచిని ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్న పనుల వల్ల వెలమపేట రహదారిపైకి మురుగునీరు చేరుకున్నా పట్టించుకోకపవడంతో పంచాయతీ తీరుపై గ్రామస్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటనపై ప్రజాశక్తిలో 'డ్రెయినేజీలు అస్తవ్యస్తం' పట్టించుకోని అధికారులు అనే శీర్షికతో వార్త సోమవారం ప్రచురితమైంది. దీంతో స్పందించిన విస్తరణ అధికారి ఆనందబాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రహదారి మురుగునీటి మునిగి వారం రోజులవుతున్నా దుర్వాసనతో, దోమలతో నానా అవస్తలు పడుతున్నా ఎవరు పట్టించుకోలేదని వారు ఆయనకు తెలిపారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం పరిశీలించేందుకు కూడా సంఘటన స్థలానికి రాలేదన్నారు. దీంతో మురుగునీటిలో దోమలు వ్యాప్తి చెంది, రాత్రి వేళలో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే పంచాయతీ సిబ్బందిని సంఘటన స్థలానికి పిలిపించి మురుగునీరు పోయేలా చర్యలు చేపట్టి, వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, సున్నం చెల్లించారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందిని ప్రజాశక్తి ద్వారా తెలుసుకొని వెంటనే స్పందించి సమస్యను దగ్గరుండి పరిష్కరించిన ఆనందబాబును స్థానికులు అభినందించారు.

'ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం'

ప్రజాశక్తి - చింతలపూడి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

ప్రకృతి వ్యవసాయంతోనే మానవులు ఆరోగ్యంగా జీవించగలరని చింతలపూడి ఎంపిడిఒ ఎం.మురళీకృష్ణ తెలిపారు. డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజింగ్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ ఎస్.రాంబాబు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడటం వలన ప్రాణాంతకమైన వ్యాధులతో మానవాళి ఇబ్బందులకు గురవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులను వాడితే వాటిని అధిగమించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి డిప్యూటీ తహశీల్దార్ పాతిమున్నిసా బేగం, ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి జయరాజు, గుత్తి శ్రీనివాస వర్మ, పింగిలి నాగరాజు, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం దాతల సహకారంతో విద్యార్థులకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు వీలుగా బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దాత బళ్ల త్రిమూర్తులు ఆర్థిక సాయంతో తాడేపల్లిగూడెం ఆర్‌టిసి డిపో అధికారులు 300 మంది విద్యార్థులకు సిద్ధం చేసిన ఈ పాస్‌లను అందివ్వడం అభినందనీయమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు అన్నారు. విద్యార్థులు వారు కోరుకున్న రూట్ నుంచి 20 కిమీ పరిధిలో ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని డిపో మేనేజర్ వైఎస్ఎన్.మూర్తి తెలిపారు. అనంతరం దాత త్రిమూర్తులను ఎంఎల్ఎ శాలువతో సన్మానించి, జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటి రిజిస్ట్రార్‌గా గోపాలరాజు

నూజివీడు రూరల్:నూజివీడు క్యాంపస్‌లో ఆర్‌జియుకెటి ఎపి రిజిస్ట్రర్‌గా సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ఎస్ఎస్‌వి.గోపాలరాజు మంగళవారం నియమితులయ్యారు. ఆర్‌జియుకెటి నూజివీడు నిర్దేశకులు ఆచార్య జివిఆర్.శ్రీనివాసరావు, పరిపాలన అధికారి పి.ప్రదీప్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు.

చినవెంకన్న ట్రస్ట్ బోర్డ్ సభ్యునిగా రామ్మోహన్

ద్వారకాతిరుమల: చిన్న వెంకన్న దేవస్థానంలో ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ట్రస్ట్ బోర్డ్ మెంబెర్‌గా కోరుకొండ వాస్తవ్యులు ఎం.రామ్మోహన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాథరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ స్వామివారి దేవస్థానంలో ట్రస్ట్ బోర్డ్ మెంబెర్‌గా ఉండటం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారిగా రవిప్రసాద్

నూజివీడు రూరల్:మండలంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిగా రావి రవిప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల పరిధిలో బిసి హాస్టల్స్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రవి ప్రసాద్ బాధ్యతలు చేపట్టడంతో వార్డెన్స్, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. హాస్టల్స్ పనితీరు పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలం వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వే ప్రారంభించినట్లు వైద్యాధికారిని సుష్మ తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం పాలాచర్ల, రాజవరం గ్రామంలో సిహెచ్‌ఓ.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఇంట్లో వారి ఆరోగ్య వివరాలు సేకరించి, అవసరమగు పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్:పట్టణంలోని ఐదవ వార్డులోని ఎంప్లాయిస్ కాలనీలో ఇంటింటికీ హెల్త్ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఎఎన్ఎం విజయ కుమారి మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యంగా జలుబు, దగ్గు, జ్వరం, బిపి, షుగర్ వంటి లక్షణాలతో పాటు, ఇతర వ్యాధి లక్షణాలను నమోదు చేసి పరీక్షలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సిహెచ్.రవీంద్ర పాల్గొన్నారు.

ఉంగుటూరు:జగనన్న ఆరోగ్య సురక్షాపై ఉంగుటూరు మండలంలో మంగళవారం నుంచి గ్రామాల వారీగా సర్వే కార్యక్రమం మొదలైందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ యు.ఆంజనేయులు తెలిపారు. వెల్లమిల్లి పంచాయతీ పరిధిలో ఆరోగ్య, ఆశా, గ్రామ వాలంటీర్లు సహకారంతో ఇంటింటా సర్వే చేశారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కె.సుబ్బరాజు వర్మ, శ్రావణ్‌రెడ్డి సర్వే తీరును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వస్కా కుమార్‌రాజా, కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

కుస్తీ పోటీల్లో పోలవరం విద్యార్థికి ప్రథమ స్థానం

పోలవరం: పెదవేగి సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ కుస్తీ పోటీలలో పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి గోపాల కళ్యాణ్‌బాబు అండర్-17 బాలుర విభాగంలో ప్రథమస్థానంలో నిలిచాడని ప్రధానోపాధ్యాయురాలు ఎల్.చూడామణి తెలిపారు. ఈ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ఈనెల 21 నుంచి విజయవాడ నున్నా కాలేజీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడన్నారు.

నేటి నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు

భీమడోలు:మండల పరిధిలో ఆధార్ నమోదు, నవీకరణ కోసం ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మొబైల్ ఆధార్ క్యాంపులు మూడు కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా గుండుగొలను, పూళ్ళ, గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయాలు నెంబర్-1 వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గణేష్ మండపాలు పరిశీలన

నూజివీడు రూరల్:మర్రిబంధం గ్రామంలోని గణేష్ మండపాలను రూరల్ సిఐ ఆర్.అంకబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

కుక్కల బెడదను తొలగించాలి

జంగారెడ్డిగూడెం:లక్కవరంలో వీధి కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని, వైరస్ సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, నిడమర్రు మండలం, చిననింద్రకొలను గ్రామ కాపురస్తులైన గాదిరాజు అర్జునరాజు గారి భార్య దుర్గా చందు అను నా **డాక్యుమెంటు నెంబరు 3215/2022 (SRO),** గణపవరం ఒరిజినల్ దస్తావేజును చిననింద్రకొలను గ్రామం నుండి గణపవరం బ్యాంకుకు వస్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు ఉన్న కవరుతో పాటు పడిపోయినది. కావున దొరికినవారు ఈక్రింది ఫోన్ నంబరుకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

దుర్గ చందు
W/o. అర్జునరాజు, చిననింద్రకొలను
నిడమర్రు మండలం, సెల్: 9907724999

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటర్ ఐ.పి. నెం. 14/2022

బిట్వీన్:
కసుకుర్తి పద్మావతి -పిటీషనరు/ పిటీషనరు
వెర్సెస్
కట్టుబోయిన సత్యకుమారి & 3 వగైరాలు
-రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంధములో 2వ రెస్పాండెంటు అయిన కట్టుబోయిన వెంకట ఆదిశేషు, S/o. ఆదినారాయణ, హిందూ, 47 సంగలు, కంప్యూటర్ ఇంజనీర్, డోర్ నెం. 7-11-32, మోకావారిపాలెం, నర్సాపురం టౌన్, పశ్చిమగోదావరి జిల్లా వాస్తవ్యులు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచూ కాలం గడుపుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు అమలు పర్చగలందులకు ఆర్డరు వేసినందున సదరు 2వ రెస్పాండెంటు గారు **ది. 12-10-2023వ తేదీన** పై కోర్టుకు హాజరై తమకు గల ఆక్షేపణలు కోర్టు వార్కి తెలియపర్చుకొనవలయును. స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపర్చుకొనగలరు. అట్లు కాని యెడల మీరు పరోక్షంగా తీర్మానింపబడుదురని యిందుమూలముగా మీకు ఈ పత్రికా ప్రకటన పూర్వకంగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.యన్.తాజుద్దీన్ బాబా
పిటీషనరు/ పిటీషనర్ తరపు న్యాయవాది
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది4-9-2023 సెల్: 9949014216

వేలం ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిలు జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. 322/2011 in O.S. 348/2007

Between:
గోళ్ళ యలమందరావు -*DHR/వాది*
AND
శ్రీ లంకా శ్రీనివాసరావు
శ్రీమతి లంకా రాజేశ్వరి -*JDRs/ ప్రతివాద్లు*

పై నంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు కొరకు JDRs/ ప్రతివాద్లు యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో గల ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 04-10-2023వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. యావన్మంది వేలంపాటలో పాల్గొని పాడుకోవచ్చును. కోర్టు వారి షరతులు వర్తించును.

షెడ్యూలు ఆస్తి వివరము

పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రారు యిలాకా ఏలూరు నగరం T.S. No. 1572, పాత అసెస్మెంటు నెంబరు 3294, దాఖలా చ||గ||లు 130, అందులో గల పెంకుటిల్లు నెం. 3బి-3-8 కు హద్దులు.
దక్షిణం: శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి తాలూకు ఆస్తి.
తూర్పు: డి.మధుసూదనరావు ఆస్తి.
పడమర: మునిసిపల్ బజారు.
ఉత్తరం: ఆర్.లక్ష్మణరావు అస్తి.
ఈ హద్దుల మధ్య సుమారు 130 చ||గ||ల ఇంటి స్థలం, అందలి పెంకుటిల్లుతో సహా వేలం వేయబడును.
DHR విలువ: రూ. 2,00,000/-లు
అమీనా విలువ: రూ. 7,50,000/-
ఏలూరు **E.SRINIVASA BABU**
ది.19-9-2023 Advocate, Eluru

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 263/23

అర్దాల యెస్తేరు రాణి -వాది
మరియు
ముఖమట్ల మరియమ్మ -ప్రతివాది

పై నెంబరులో మీ పై వాది గారు దావా వేయగా, కోర్టు వారి ఆర్డరు ప్రకారం దావా సమన్లు మీకు పంపియున్నారు. మీరు దురుద్దేశ్య పూర్వకముగా కోర్టు వారు పంపిన దావా సమన్లు పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున యీ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్నచో మీరు **ది. 16-10-2023వ తేదీన ఉదయం గం|| 10.30 ని||ల** లగాయితు పై కోర్టులో మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని తెలియపర్చుకొనగలరు. లేనిచో మీపై పరోక్షముగా తీర్పు చెప్పబడును.

బిహెచ్.శేషు
తాడేపల్లిగూడెం వాది తరపు అడ్వకేటు
12-9-2023 తాడేపల్లిగూడెం

పోయినవి

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, చెక్కపల్లి గ్రామ కాపురస్తులు **కాటేపల్లి సీతారామయ్య గారి కుమారుడు కాటేపల్లి రమేష్** ఇచ్చిన ప్రకటన.

నాకు అక్కిరెడ్డిగూడెం, ధర్మాజీగూడెం ఎస్‌బిఐ లో సేవింగ్ బ్యాంక్ అక్కౌంట్‌లు, చెక్ బుక్‌లు కలవు. నా భార్య కాటేపల్లి లక్ష్మి గారికి అక్కిరెడ్డిగూడెం ఎస్‌బిఐ లో సేవింగ్ బ్యాంక్ అక్కౌంట్, చెక్ బుక్ కలవు. నేను ది. 15-09-2023 సాయంత్రం 5 గం||ల సమయంలో నా ఇంటి నుండి చెక్కపల్లి సెంటర్‌లో ఉన్న జిరాక్స్ షాప్‌కి నా దస్తావేజులు ఫోటోస్టాట్ తీయించుకొనుటకు వెళ్ళగా ఆ దస్తావేజులతో పాటు ఉన్న సంతకాలు కలిగిన నాకు చెందిన 985384 మరియు 985385 అక్కిరెడ్డిగూడెం ఎస్‌బిఐ చెక్కులు రెండు, 412832 మరియు 412833 నెంబరు గల ధర్మాజీగూడెం ఎస్‌బిఐ చెక్కులు రెండు మరియు నా భార్య కాటేపల్లి లక్ష్మి కి చెందిన 184133 నెంబరు గల ఎస్‌బిఐ అక్కిరెడ్డిగూడెం చెక్కు ఒకటి మొత్తం అయిదు ఎస్‌బిఐ చెక్కులు నా బాగ్ నుండి ఎక్కడో దారిలో జారి పడిపోయి కనబడకుండా పోయినవి. నేను వెదికినా అవి దొరకలేదు. ఆ చెక్కులు ఎవరికైనా దొరికిన వాటిని వెంటనే నాకు అందజేయగలరు లేదా నా ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వగలరు.

ముసునూరు **కాటేపల్లి రమేష్**
ది.20-9-2023 సెల్: 9177658682

మహారాజశ్రీ ఏలూరు ప||గో||జిల్లా 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No.s OP 648/2022, OP 672/2022, OP 676/2022, OP 677/2022, OP 702/2022

Between:
మరడా అనూష వగైరా -పిటీషనర్లు
Vs
ఖుర్షీద్ వగైరా -రెస్పాండెంట్లు

R-1: ఖుర్షీద్, S/o. ఇస్లాం, చేపల లారీ నెం. AP 39 TX 4929, డ్రైవరు C/o. నాగ హనుమాన్ ఫిష్ ప్యాకర్స్, ఏలూరు.

పై నంబర్లు గల గ్రంధములలో మీరు 1వ ప్రతివాదియై వున్నారు. కావున మీరు **ది. 18-10-2023వ తేదీన ఉదయం 10.30 గం||లకు** పై కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలంగా తెలియచేయడమైనది.

(By Order 1st ADJ, Eluru)
ఏలూరు తుకారం
అడ్వకేటు, ఏలూరు

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1067/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri and Others
...Respondents /Defendants
NOTICE

3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the petition to set a side the abatement in filing the L.R. petition The Honourable court order notice in the above petition to the 3rd proposed party /9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party /9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

(As Per Court Orders)
Eluru, 13-09-2023.
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1069/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri & others
...Respondents /Defendants
NOTICE

3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the L.R. petition The Honourable court order notice in the above petition to the 3rd proposed party /9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party/9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

Eluru, 13-09-2023.
(As Per Court Orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: ELURU
I.A.No.1068/2022
O.S.NO.20/2011

Between:
Smt. Vemula Menda Leela Veera Venkata Lakshmi Devi and Another
...Petitioners / Plaintiffs
VS
Sri Veera Prathapa Korukonda Hamveera Divyya Santhisri & others
...Respondents /Defendants
NOTICE

3rd Proposed Party /9th Respondent:
Burri Prasanna Lakshmi, Wife of Lakshmana Rao, D/o. Murali Hari Nadhan, 6th Ward, Sreeramavaram Village, Yepugunta Sivaru, T.Narasapuram Mandal, WGDT.

Whereas the petitioner filed suit for partition of the plaint schedule property against the defendants 1 to 6. During the pendency of the suit the 6th respondent died and that the petitioner filed the petition to condone the delay of 205 days in filing the L.R. petition. The Honourable court order notice in the above petition to the 3rd proposed party/9th respondent.

Whereas as the notice addressed to the 3rd proposed party/9th respondent. in the above petition could not be served as last known address and the notice could not be served.

Whereas the Honorable court ordered notice 3rd proposed party/9th respondent. by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on **04-10-2023 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

Eluru, 13-09-2023.
(As Per Court Orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.

మహారాజ శ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
యస్.ఓ.పి. నెం. 2/2023

బిట్వీన్:
అంబళ్ళ తరుణ్ లక్ష్మీకుమార్ **...పిటీషనరు**
మరియు
నిల్ **...రెస్పాండెంటు**

యిందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పై పిటీషన్లోని పిటీషనర్ తండ్రి గారైన అంబళ్ళ బుచ్చిబాబు ది.19-11-2020వ తేదిన ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. సదరు బుచ్చిబాబుకు పిటీషనర్ మరియు పిటీషనర్ తల్లి అయిన అంబళ్ళ అరుణ ముఖ్యవారసులు అయివున్నారు. తదుపరి ది.13-03-2021వ తేదిన బుచ్చిబాబు గారి భార్య అయిన అంబళ్ళ అరుణగారు ఇంటెస్టేట్‌గా మరణించియున్నారు. పిటీషనర్ తల్లిదండ్రుల మరణానంతరం పిటీషనర్ మాత్రమే ఏకైక వారసుడు అయివున్నాడు. పిటీషనర్ తండ్రి అయిన బుచ్చిబాబు, ఆయన జీవిత కాలంలో పోస్టల్ డిపార్టుమెంట్‌లో పోస్ట్‌మ్యాన్‌గా పనిచేయుచూ, 4 పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొనియున్నారు. కావున పిటీషనర్ తన తండ్రిగారైన అంబళ్ళ బుచ్చిబాబు గారి యొక్క ఏకైక వారసునిగా డిక్లేర్ చేయవలసినదిగా, తన తండ్రిగారి యొక్క పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల సొమ్ము అయిన రూ.11,49,309/- లు పొందు నిమిత్తముగా తన పేరున సక్సెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయవలసినదిగా శ్రీ కోర్టువారి వద్ద పై నెంబరు సక్సెషన్ ఓ.పి. దాఖలు చేసియున్నారు. సదరు పై తెలిపిన పిటీషనర్ పేరున సక్సెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయుటలో ఎవరికైననూ ఏమైననూ అభ్యంతరములు వున్నయెడల **ది.20-10-2023వ తేదీ ఉదయం 10:30లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరటమైనది.** లేనిచో పై తెలిపిన పిటీషనర్ సదరు మరణించిన శ్రీ అంబళ్ళ బుచ్చిబాబు గారి వారసునిగా భావించి, కోర్టు వారు తగు ఉత్తర్వులను జారీచేయగలరని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
నూజివీడు, **మంకెన నరసింహారావు**
20-9-23 పిటీషనరు తరుపు న్యాయవాది